بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 23.02.2024 (Telugu)**

# ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణి ప్రస్తావన, హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) స్థాయి, అంతస్తు గురించి ఇతరుల అభిప్రాయాలు

## పాకిస్తాన్, యెమెన్ అహ్మదీయులు, పాలస్తీనీయుల కొరకు దుఆల పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 23.02.2024 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ اِيَّاكَ نَعۡبُدُ وَاِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ اَنۡعَمۡتَ عَلَيۡهِمۡ ۙ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణి కొన్ని కోణాలను తెలుపుతాను. ఈ భవిష్యవాణి పూర్తి అయినందున ప్రతి సంవత్సరం జల్సాలు కూడ నిర్వహించబడుతాయనే విషయం ప్రతి అహ్మదీకి తెలుసు. ఈ భవిష్యవాణి 1886 ఫిబ్రవరి 20వ తేదీ నాటిది. ఇందులో హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంకు విభిన్న లక్షణాలతో కూడిన కుమారుని జనన వార్త అందించబడెను. కాని ఈ విషయం వివరించకముందు నేను పిల్లలు, కొందరు నవయువకులకు కూడ కలిగే ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వదలచితిని. **మనం జన్మ దినం జరుపుకోనప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) జన్మ దినం ఎందుకు నిర్వహిస్తారని** వారు ప్రశ్నిస్తారు. దీని గురించి స్పష్టం చేస్తున్నదేమనగా మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ జన్మ దినం నిర్వహించబడదు. భవిష్యవాణి పూర్తి అయినందుకు సభలు నిర్వహించబడుతాయి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని (రజి) జన్మ దినం 1889 జనవరి 12వ తేది. ముస్లిహ్ మౌఊద్ భవిష్యవాణి ఏమిటో తల్లిదండ్రులు పిల్లలకు చదివి వినిపించవలెను. ఇదొక అద్భుతమైన భవిష్యవాణి. గత గ్రంథముల ఆధారంగా గత ప్రవక్తలు కూడ వార్తనందించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం దీనిని ప్రకటించాలని అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను ఆదేశించెను.

ఇదొక సుదీర్ఘ భవిష్యవాణి. ఈ భవిష్యవాణిలో ఆయా బాలుని విశిష్టతలు ప్రస్తావించబడెను. వాటిలోని ఒకట్రెండింటిని నేను ప్రస్తావింతును. అల్లాహ్ తఆలా ఇట్లనెను. అతడు చాలా మేధావి, వివేకవంతుడగును. అతడు బాహ్యాంతర జ్ఞానములతో పూరించబడును. అతడు ఖైదీల విడుదలకు కారకుడగును. ఆ సుదీర్ఘ భవిష్యవాణీలోని కొన్ని విషయములివి. ప్రస్తావించబడిన వ్యవధిలోనే ఆ బాలుడు జన్మించినట్లు, అనంతరం భవిష్యవాణి మేరకు మొత్తం 50 లేదా 52 భాగాలు అతనిలో పూర్తి అయినట్లు మనం చూశాము. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఖిలాఫత్ హయాంలోని ప్రతి రోజు ఈ భవిష్యవాణి పూర్తగుతున్నట్లు వ్యక్తమయ్యెను. అహ్మదియ్య జమాఅత్ అభివృద్ధి యొక్క ప్రతి రోజు ఇందుకు అద్భుత నిదర్శం. ఈ భవిష్యవాణి గురించి ఆసియాలోని సుపరిచిత నీతి, నిజాయితి పరులైన జమాఅతేతర

వ్యక్తుల సాక్ష్యములను నేనిప్పుడు ప్రవేశపెట్టెదను.

ఒక పరిశోధకుడు, నిజాయితి పరుడు, పాత్రికేయుడు, చరిత్రకారుడు మౌలానా గులాం రసూల్ మెహెర్ గారు షేఖ్ అబ్దుల్ మాజిద్ గారికిట్లు తెలిపిరి. మీ ఏదేని పుస్తకంలో ఈ గొప్ప వ్యక్తి ఘనకార్యముల పూర్తి వివరాలు లేవు. మేము వారిని చాలా దగ్గరి నుండి చూశాం, అనేక సార్లు వారితో భేటి అయినాం, ముస్లిం సమాజం కొరకు వారి ఉనికి త్యాగాల నిధి, నేను వారి వ్యక్తిత్వంలో వర్గపోరు లేదా అసూయను నామమాత్రానికి కూడ చూడలేదు. వారెంతో గొప్ప మేధావి. విచారము! ముస్లింలు మిర్జా గారిని సరిగ్గా గౌరవించలేదు. తీవ్ర వ్యతిరేక తూఫానులు ఎదురైనను నిరాశ, అలసత్వానికి గురైనట్లు మిర్జా గారిని నేనెన్నడు చూడలేదు.

లాల భీమ్ సేన్ సుపుత్రులు గౌ॥ లాల కన్వర్ సేన్ మాజీ ప్రధాన న్యాయమూర్తి కాశ్మీర్ గారు హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఉపన్యాసం **"ప్రపంచ భాషలలో అరబి భాష స్థాయి"** గురించి తమ అభిప్రాయం తెలుపుతు తమ ప్రసంగంలో ఇట్లనిరి. ఇవ్వబడిన లెక్చర్ చాలా గొప్ప జ్ఞానం, తత్వంతో కూడినదై ఉండెను. సుదీర్ఘ కాలం వరకు ఈ లెక్చర్ ప్రభావం నా హృదయంలో నుండునని నేను ఆశిస్తున్నాను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ప్రాపంచిక విద్యాపరంగా ప్రైమరీలో కూడ ఉత్తీర్ణులు కాలేదు. అల్లాహ్ తఆలా వాగ్దానం చేసిన విధంగా ఆయా విద్య అల్లాహ్ తఆలా వారికి ప్రసాదించెను. ఫలితంగా ఇతరులు కూడ వారిని పొగడకుండా ఉండలేక పోయారు.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఖలీఫా అయిన కొన్ని రోజుల తర్వాత ఒక అమెరికన్ పాద్రీ ఖాదియాన్‌కు వచ్చి కొన్ని ముఖ్యమైన ధార్మిక ప్రశ్నలను ప్రవేశపెట్టుతు నేటి వరకు ముస్లింల పెద్ద పెద్ద విద్యావేత్త, పండితుడు ఈ ప్రశ్నలకు సంతృప్తికరమైన సమాధానం ఇవ్వలేదు, కనుక ఈ ప్రశ్నలకు మీ ఖలీఫా గారితో సమాధానం పొందుటకు నేను ప్రత్యేకంగా వచ్చానని అనెను. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) ఎంతో ప్రశాంతతో ఆయా ప్రశ్నలన్నిటిని విని చాలా సంతృప్తికరమైన సమాధానాలు ఇవ్వగా ఆ పాద్రి ఇట్లనెను. నేను నేటి వరకు ఇటువంటి వివేకంతో కూడిన, నిదర్శనపరమైన ఉపన్యాసంను ఏ ఒక్క ముస్లిం వ్యక్తి నోట వినలేదు. మీ ఖలీఫా చాలా పెద్ద విద్యావేత్తగా, ప్రపంచ మతాలపై వారికి గట్టి పట్టు ఉన్నట్లు అనిపిస్తుంది. ఇలా చెప్పిన తర్వాత అతడెంతో మర్యాదతతో హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) హస్తంను ముద్దాడి, తిరిగి వెళ్లి పోయెను.

సియాసత్ పత్రిక ఇట్లు వ్రాసెను. ధార్మిక విభేదాల విషయంను పక్కకు పెట్టినచో గౌ॥ బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు (రజి) రచనల రూపంలో చేసిన పని చాలా ఎక్కువగా, ప్రయోజనకరంగా, అన్ని రకాలుగా ప్రశంసించదగ్గది.

మౌలానా ముహమ్మద్ అలీ జౌహర్ గారు **రౌండ్ టేబుల్ సమావేశం** లండన్ గురించి తమ పత్రిక 'హమ్‌దర్ద్'లో ఇట్లు వ్రాసిరి. మిర్జా బషీరుద్దీన్ మహ్మూద్ అహ్మద్ మరియు వారి క్రమశిక్షణతో కూడిన జమాఅత్ గురించి ఇచట నేను ప్రస్తావించనిచో కృతఘ్నుత అగును. వారు తమ పూర్తి శ్రద్ధలను విశ్వాసాలు, విభేదాలకతీతంగా ముస్లిలందరి ప్రగతి కొరకు సమర్పించిరి. వీరిప్పుడు ఒక వైపు ముస్లింల రాజకీయాలలో ఆసక్తి చూపుతుండగా మరో వైపు ముస్లింలను ఏకం చేయుటకు, ప్రచారం, వ్యాపారంలో

కూడ ఎంతో చురుకుగా నిమగ్నమై ఉన్నారు. ఈ క్రమ శిక్షణతో కూడిన జమాఅత్ కార్యాచరణ ముస్లింల పెద్ద సమూహం కొరకు సాధారణంగా (వేదికలెక్కి కూర్చొని గొప్ప గొప్ప ప్రకటనలు చేసే నాయకులకు, కాని అంతర్గతంగా వీరు చాలా నిస్సారమైన ప్రకటనలు చేయు) పెద్ద పెద్ద వ్యక్తులకు ప్రత్యేకంగా ఆదర్శంగా రుజువయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.

డాక్టర్ అల్లామా ఇఖ్బాల్ గురించి ఈ విషయాలు కూడ రికార్డ్‌లో భద్రపరచబడినవి. 1927 మార్చి 24వ తేదీన లాహోర్‌లో ఒక సమావేశం జరిగింది. దీనికి అల్లామా ఇఖ్బాల్ అధ్యక్షత వహించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) అక్కడ ప్రసంగించారు. దాని తర్వాత అల్లామా గారిట్లనిరి. ఇటువంటి ఉపన్యాసం చాలా కాలం తర్వాత వినే అవకాశం లభించినది. ప్రత్యేకంగా పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను మిర్జా గారు (రజి) ఎంతో అద్భుతంగా విశ్లేషించారు. ఈ ఉపన్యాసంతో నాకు కలిగిన ఆనందం దూరము కాకూడదనే ఉద్దేశంతో నేను నా ప్రసంగంను పొడిగించదలచు కోలేదు.

హజ్రత్ ముస్లిహ్ (రజి) 1919 సం॥లో లాహోర్‌లో **"ఇస్లాంలో విభేదాల ఆరంభం"** అనే అంశం మీద ఒక అద్భుతమైన లెక్చర్ ఇచ్చిరి. సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ గారు ప్రిన్సిపల్ ఇస్లామీయ కాలెజ్ లాహోర్ తమ అధ్యక్ష ప్రసంగంలో ఇట్లు తెలిపిరి. ఈ ఉపన్యాసం చాలా విజ్ఞానవంతమైనది. నాకు కూడ ఇస్లామీయ చరిత్ర గురించి కొంత అవగాహన గలదు. హజ్రత్ ఉస్మాన్ కాలములోని విభేదాల వాస్తవికతను ముస్లింలు లేదా ముస్లిమేతరులు అయినను చాలా కొద్ది మంది చరిత్రకారులే అర్థం చేసుకొని, ఈ వినాశనకర, మొదటి అంతర్గత యుద్ధ కుట్ర కారణాలను తెలుసుకొనుటలో సఫలమైనారు. హజ్రత్ మిర్జా గారు అంతర్గత వర్గ పోరు కుట్రలను తెలుసుకోవడమే కాక ఖిలాఫత్ దర్బారులో చాలా కాలం వరకు అయోమయానికి గురి చేసిన సంఘటనలను వారెంతో స్పష్టంగా క్రమ పద్ధతిలో కూడ ప్రస్తావించారు. నిదర్శనములతో కూడిన ఇటువంటి వ్యాసం ఇస్లామీయ చరిత్ర పట్ల ఆసక్తి గల సభ్యులు ఇంతకు ముందెన్నడు వినలేదని నా అభిప్రాయం.

అక్బారుల్ ఇమ్రాన్ దమిష్క్ 1924 ఆగస్టు 10వ తేదీన "దమిష్క్‌లో మహ్దీ" అనే శీర్షికతో ఇట్లు వ్రాసెను. లోతైన పరిశోధకులుగా, విద్యావేత్తగా, అన్ని మతాలు, వాటి చరిత్ర, తత్వం గురించి అద్భుత అవగాహన గల, దైవ శాసన వివేకం, తత్వం తెలిసి ఉన్న వ్యక్తిగా వారిని మేము గుర్తించాం.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) పరమపదించినప్పుడు ప్రముఖ పాత్రికేయులు, రాజకీయవేత్త మియాఁ ముహమ్మద్ షఫీ గారు ఇట్లు వ్రాసిరి. మిర్జా మహ్మూద్ అహ్మద్ (రజి) గారు ఖిలాఫత్‌ను అధీష్టించిన తర్వాత తమ జమాఅత్‌ను ఏ విధంగా పటిష్టపరిచినారో, ఏ విధంగా సదర్ అన్జుమన్ అహ్మదియ్యను క్రియాశీలక, గట్టి సంస్థగా మార్చినారో చూస్తే వారి అద్భుత కార్యనిర్వాహక శక్తి తెలుస్తుంది. వారి వద్ద ఏదేని విశ్వవిద్యాలయ పట్టా లేకుండెను. కాని వారు స్వంతంగా పఠించి తమను తాము విద్యావేత్తంగా అనిపించుకున్నారు. మిర్జా గారు చాలా గంభీర ఉపన్యాసకులు, అనుభవజ్ఞులైన రచయితగా పేరు పొందడమే కాక ప్రతి అవకాశాన్ని అనర్గలంగా వినియోగించుకునే వారు. తద్వారా జమాఅత్ ప్రగతికి మార్గాలు సుగమం అయ్యేవి.

హజ్రత్ ముస్లిహ్ మౌఊద్ (రజి) విభిన్న అంశాలలో జమాఅత్‌కు మరియు ముస్లింలకు

సాధారణంగా మార్గదర్శకం చేశారు. వారి (రజి) పుస్తకాలు అనేక పెద్ద సంపుటిలలో ఉన్నాయి. ఖుత్బాలున్నాయి. పాత నోట్స్‌లలో ముద్రించబడని నోట్స్ లేదా ఖుత్బాలు మరియు ప్రసంగాలలో పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణలు లభిస్తున్నాయి. అవి కూడ ముద్రించబడును. ఇన్‌షాఅల్లాహ్. అనేక పుస్తకాలు ఆంగ్లంలో కూడ ప్రచురితమైనవి. ఉర్దు రాని వారు ఈ విజ్ఞాన నిధిని ఉపయోగించుకొనుటకు ప్రయత్నించవలెను. ఈ విజ్ఞాన నిధితో మనందరం లబ్ది పొందుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం పాకిస్తాన్‌లో జమాఅత్‌కు విరుద్ధంగా కార్యాకలాపాలు మరల మొదలైనవి. ఎన్నికలలో ఓటమి పాలైన రాజకీయ నాయకులు, మౌల్వీలు లేదా తాము ఆశించిన విధంగా ఫలితాలు లభించని వ్యక్తులు పెద్ద సంఖ్యలో అశాంతిని వ్యాపింపజేయుటకు అహ్మదీయులపై దాడులు చేస్తున్నారు. కావున అహ్మదీయులు జాగ్రత్తగా ఉండడంతో పాటు దుఆలు, దానములపై అధిక దృష్టి సారించవలెను. అహ్మదీయులను అల్లాహ్ తఆలా రక్షించుగాక!

యెమెన్ అహ్మదీయుల కొరకు కూడ చాలా దుఆలు చేయండి. వారి కొరకు కూడ అల్లాహ్ తఆలా సులభములను కల్గించుగాక! పాలస్తీనీయుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా వారిని కూడ కరుణించుగాక! పెద్ద శక్తుల దౌర్జన్యాల నుండి వారికి మోక్షం కలిగించుగాక!

చివరలో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఘూనాలో జమాఅత్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి అయినందున అక్కడ శతాబ్ది వార్షిక జల్సా విజయవంతం అగుటకు దుఆలు చేయాలని పిలుపునిస్తు ఇట్లనిరి. రేపు ఇక్కడి నుండి జల్సను ఉద్దేశించి నేను ప్రత్యక్ష్యంగా ప్రసంగింతును. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా అన్ని విధాలా దీనిని విజయవంతం చేయుగాక!

اَلْحَمْدُ لِلّٰهِ نَحْمَدُهٗ وَنَسْتَعِيْنُهٗ وَنَسْتَغْفِرُهٗ وَنُؤْمِنُ بِهٖ وَنَتَوَكَّلُ عَلَيْهِ ـ وَنَعُوْذُ بِاللّٰهِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَيِّئَاتِ اَعْمَالِنَا ـ مَنْ يَّهْدِهِ اللّٰهُ فَلَا مُضِلَّ لَهٗ وَمَنْ يُّضْلِلْهُ فَلَا هَادِيَ لَهٗ ـ وَنَشْهَدُ أَنْ لَّآ اِلٰهَ اِلَّا اللّٰهُ وَنَشْهَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ ـ عِبَادَ اللّٰهِ رَحِمَكُمُ اللّٰه! اِنَّ اللّٰهَ يَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِيْتَآءِ ذِی الْقُرْبٰی وَيَنْهٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْكَرِ وَالْبَغْيِ ـ يَعِظُكُمْ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ـ اُذْكُرُوا اللّٰهَ يَذْكُرْكُمْ وَادْعُوْهُ يَسْتَجِبْ لَكُمْ وَلَذِكْرُ اللّٰهِ اَكْبَرُ ـ

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*